# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

బుధవారం 02 07 2025

సంపుటి 1 సంచిక 63

పేజీలు : 03

UDYAM / TS-09-0148996



విలేకరులు కావలెను

నిత్య నూతన ఒరవడితో నిజాలను నిర్భయంగా అందిస్తూ, ప్రత్యేకంగా వార్తా కథనాలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్న దశ పత్రికలో భాగమయ్యేందుకు తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి ఆసక్తి గల అభ్యర్థులను ఆహ్వానిస్తున్నాము

జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్
ఆర్.సీ. ఇన్చార్జులు
మండల రిపోర్టర్లు
క్రైమ్ రిపోర్టర్లు


73375 46647

దశ PRESS నిజం.. నిర్భయంగా.. ప్రత్యేక ప్రతినిధి తెలంగాణ

Off. Add.: H. No. 2-1-131/97, 1st floor, Rd no 6, Venkatramana Colony, Nagol, Hyderabad -TG - 500068.

www.DASHANEWS.com

(మీ వివరాలను వాట్సప్లో పంపగలరు)

## నైతిక విలువలను చెరిపేస్తున్న కో లివింగ్.. ?

తెలుగు రాష్ట్రాల్లో కో లివింగ్ కల్చర్‌పై ఆందోళన వ్యక్తమౌతోంది,అమెరికా, కెనడా లాంటి దేశాల్లో కో లివింగ్‌కు, హైదరాబాద్, బెంగళూరు, భారత్‌లోని ఇతర నగరాల్లో కో లివింగ్‌కు తేడా ఏంటి?భారత్‌లాంటి దేశాల్లో ఒకప్పుడు పరిచయంలేని అమ్మాయిలు, అబ్బాయిలు రోడ్డు మీదో, ఇంకెక్కడైనా బహిరంగ ప్రాంతాల్లోనో కలిసి కనిపించడాన్నే తప్పుగా భావించేవారు.

వివరాలు 3లో

## 9, 10 తేదీల్లో ఆధార్ మెగా క్యాంపులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా మేగా ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. 9,10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం, నవభారత్, పాల్వంచలో ఈ క్యాంపులు జరగనున్నట్లు తెలిపారు. ఆధార్ కార్డులో తప్పులున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వివరాలు 2లో



## ఒడిశా రాష్ట్రంలో ఎన్‌కౌంటర్.. ఇద్దరు మావోలు మృతి

ఒడిశా రాష్ట్రం కందమూల్ జిల్లా బిలిగూడోలలో ఎన్‌కౌంటర్ జరిగింది. సుఖలాడ గ్రామ శివారులో మావోయిస్టులు భద్రతా సిబ్బంది మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోలు మృతి చెందారు. ఘటనా స్థలం నుంచి భారీగా పోలీసులు మందుగుండు సామాగ్రి, రైఫిళ్లు, పిస్టోల్‌ను స్వాధీనం చేసుకున్నారు. మృతి చెందిన మావోలు చందన్, మంకుగా గుర్తించారు.

దశ,భువనేశ్వర్





# యమపాశం

## పాశమైలారం ఘటనలో 36కు చేరిన మృతుల సంఖ్య

**దశ, హైద్రాబాద్**

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలోని రసాయన పరిశ్రమలో జరిగిన దుర్ఘటనపై సీఎం ఎ.రేవంత్ రెడ్డి సమగ్రమైన దర్యాప్తునకు ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం సమగ్రమైన కార్యాచరణను రూపొందిస్తుందని చెప్పారు. ఈ ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ఒక కోటి రూపాయల చొప్పున పరిహారం అందే విధంగా చూస్తుందని తెలిపారు. పాశమైలారంలోని దుర్ఘటన జరిగిన రసాయన పరిశ్రమను సీఎం మంత్రులతో కలిసి పరిశీలించారు. పరిశ్రమలోని రియాక్టర్ భారీ విస్ఫోటనం కారణంగా ఏర్పడిన పరిస్థితులు, శిథిలాలు, పరిశ్రమ సముదాయాన్ని పరిశీలించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**దుర్ఘటనపై సమగ్రమైన దర్యాప్తునకు సీఎం రేవంత్ ఆదేశం**

**మరణించిన కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం**

**కొంతమంది ఆచూకి లేదు.**

**సంఘటనా స్థలాన్ని మంత్రులతో కలిసి పరిశీలించిన సీఎం**

మంత్రులు దామోదర రాజనర్సింహ , దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి , గడ్డం వివేక్ వెంకటస్వామి లతో పాటు ఉన్నతాధికారులు, రెస్క్యూ బృందాలతో ఘటనా స్థలాన్ని పరిశీలించిన అనంతరం అక్కడే ఉన్నతస్థాయి సమావేశంలో పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదంపై ప్రాథమిక అంచనా కాకుండా నిపుణులతో అధ్యయనం చేయించి సమగ్ర నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పలువురు బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆ కుటుంబాలను ఆదుకోవడంతో పాటు తదుపరి తీసుకోవలసిన చర్యలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మృతుల కుటుంబాలకు తక్షణ సహాయంగా ఒక లక్ష రూపాయలు, గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున అందించాలని కలెక్టర్ ను ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు "ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. బాధాకరం. చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం జరిగిన వెంటనే నిన్నటి నుంచి మొత్తం యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తూ సహాయక చర్యలు చేపట్టారు. మంత్రులు, పోలీసులు ఉన్నతాధికారులు, ఫైర్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది అంతా శిథిలాల తొలగింపు, ఇతర సహాయక చర్యలను ముమ్మరంగా

..మిగతా 2వ పేజీలో →



## ప్రముఖ సైకాలజిస్ట్ పట్టాభిరామ్ కన్నుమూత

**దశ, హైదరాబాద్:** ప్రముఖ సైకాలజిస్ట్, వ్యక్తిత్వ వికాస నిపుణులు బివి పట్టాభిరామ్ (75) కన్నుమూశారు. సోమవారం ఆయన గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన 'రావ్ సాహెబ్' భావరాజు సత్య నారాయణ సంతానంలోని 15 మంది ఒకరు పట్టాభిరామ్. కౌమార దశలో కాలి వైకల్యంతో న్యూనత భావాన్ని జయించి తానని తాను ఇంద్రజాలికుడిగా, రచయితగా తీర్చిదిద్దుకున్నారు. కాకినాడలో చదువుతున్న రోజుల్లో ఎంబేర్ రావు అనే ఇంద్రజాలికుడి దగ్గర ఆ విద్యను నేర్చుకున్నారు.1970 నాటికి ఆయన పూర్తిస్థాయి ఇంద్రజాలకుడిగా ఎదిగారు. 1984లో హైదరాబాద్‌లో కళ్లకు గంతలు కట్టుకొని రవీంద్ర భారతి నుంచి చార్మినార్ వరకూ స్కూటర్ నడిపి. ఇంద్రజాల విద్యలో తెలుగునేలపై కొత్త అధ్యాయాన్ని లిఖించారు. ఖైరతాబాద్‌లోని స్వగృహంలో ఆయన పార్థివదేహాన్ని ఉంచారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి అభిమానుల సందర్శనార్థం అక్కడ ఉంచనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు మహా ప్రస్థానంలో పట్టాభిరామ్ అంత్యక్రియలు జరగనున్నాయి.

### ప్రజలను జాగృతం చేస్తూ..

1984లో హైదరాబాద్‌లో కళ్లకు గంతలు కట్టుకుని రవీంద్రభారతి నుంచి చార్మినార్ వరకు స్కూటర్ నడిపి ఇంద్రజాల విద్యలో తెలుగునేలపై కొత్త అధ్యాయాన్ని సృష్టించారు. చేతబడి వంటి మూఢనమ్మకాలపై ప్రజలను జాగృతం చేసే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించారు.



## రాష్ట్రంలో మరో నాలుగు రోజులు వర్షాలు

**దశ, హైదరాబాద్:** రాష్ట్రంలో మరో నాలుగు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇవాళ, రేపు (మంగళ, బుధ వారాల్లో) తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాష్ట్రం అంతటా ఆకాశం మేఘావృతమై ఉన్నదని పేర్కొంది. ఈ నెల 3, 4 తేదీల్లో వర్ష తీవ్రత మరింత పెరిగే అవకాశముందని చెప్పింది. కాగా నగరంలో గత రాత్రి భారీ వర్షం పడింది. పంజాగుట్ట, లక్డీకాపూల్, మలక్‌పేట, యూసుఫ్‌గూడ, జూబ్లీహిల్స్, షేక్‌పేట, ఖాజాగూడ, మణికొండ, మేడ్చల్, సికింద్రాబాద్, హిమాయత్‌నగర్, నారాయణగూడ, తదితర ప్రాంతాల్లో రహదారులపై భారీగా వరదనీరు నిలిచింది. లక్డీకాపూల్ ద్వారకా హోటల్ కూడలిలో నిలిచిన నీటిని హైడ్రా సిబ్బంది మ్యాన్‌హోళ్లలోకి మళ్లించారు. బలమైన ఈదురుగాలులవల్ల మణికొండ, అత్తాపూర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.



## కార్మికుల సంక్షేమానికి వ్యతిరేకం కాదు: పొన్నం

**దశ, రంగారెడ్డి :** కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం వ్యతిరేకం కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు . మంగళవారం తుర్కయంజాల్ లో మున్సిపాలిటీ లోని మూగనూరు లో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు నూతన భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి రంగారెడ్డి, రోడ్స్ అండ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆర్టీసీ లో ప్రజా రవాణా వ్యవస్థలో లైఫ్ లైన్ గా ఉండి రిటైర్డ్ అయిన వారికి కమ్యూనిటీ హాల్ నిర్మిస్తున్నామని , దీనికి తుర్కయంజాల్ మున్సిపాలిటీ నుండి 5 లక్షలు కేటాయించారన్నారు. జిల్లా కలెక్టర్ ద్వారా 10 లక్షలు, ఎమ్మెల్యే రంగారెడ్డి ఎస్ డి ఎఫ్ నుండి నిధులు కేటాయిస్తారన్నారు . జీహెచ్ ఎంసీ జోనల్ కమిషనర్ తో మాట్లాడిన ఇక్కడ ఉన్న డ్రైనేజీ నాళా సమస్య పరిష్కారం చేస్తామని అన్నారు. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు పెన్షన్ లేదు ,గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీ నిర్వీర్యం చేశారన్నారు. మేము కొత్త బస్సులు, కొత్త నియామకాలు, కొత్త బస్సు డిపోలు ఇస్తు ఆర్టీసీ లాభాల్లోకి తీసుకొస్తున్నామన్నారు.



## గెలుపే లక్ష్యం.. కార్యకర్తలే నిజమైన సారథులు : రామచంద్రరావు


**దశ, హైదరాబాద్:** నేను పేరుకే అధ్యక్షుడిని. నేనెప్పటికీ కార్యకర్తను, మీ సేవకుడినే. కార్యకర్తలే ఈ పార్టీకి నిజమైన సారథులని బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు రామచంద్రారావు అన్నారు. మంగళవారం అయన ఎన్నికల తరువాత మాట్లాడారు. ఉమ్మడి ఏపీలో జనసంఘ్ అభ్యర్థి పోటీచేస్తే వెయ్యి ఓట్లు మాత్రమే వచ్చాయి కమ్యూనిస్టు పార్టీ గెలిచింది. ఆనాడు జనసంఘ్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు టపాసులు కాల్చారు. ఇదేందని కమ్యూనిస్టులు అడిగితే గత ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని సంబురాలు చేసుకుంటున్నామని చెప్పారు. ఇయాళ అదే ఉత్సాహంతో తెలంగాణలో 8 ఎమ్మెల్యే, 8 ఎంపీ, 3 ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకున్నాం. పార్టీ కోసం సైకిల్ పై రాష్ట్రమంతటా తిరుగుతూ ఎంతో కష్టపడ్డామని అన్నారు. బీజేపీ ఈ స్థాయికి వచ్చిందంటే..ఎంతో మంది కార్యకర్తల, నాయకులు త్యాగాలున్నాయి. మీ చెమట కష్టంతోనే బీజేపీ ఎదిగింది. అందరి ఆశీస్సులతో నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం గర్వంగా ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం చాలా సంతోషంగా ఉంది. కలిసికట్టుగా గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేద్దాం. నది ప్రవహించాలంటే కొత్త నీరు రావాల్సిందే. తెలంగాణ యువత రాజకీయాల్లోకి రావాల్సిందే. యువకులారా మహిళలారా బీజేపీలోకి రండి. 33 శాతం రిజర్వేషన్ల అమలుతో మహిళలకు ఎన్నో అవకాశాలు రాబోతున్నాయ్. తెలంగాణ ప్రజలంతా బీజేపీవైపు చూస్తున్నారు. పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.

## వైద్యసేవల్లో రాజీ పడొద్దు

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి .. వనస్థలిపురం ఏరియా దవాఖానలో తనిఖీ

**దశ, ఎల్బీనగర్, :** ప్రభుత్వ ఆసుపత్రికి పేద ప్రజలే వస్తారని, వారికి ఇబ్బందులు లేకుండా ఉత్తమ వైద్య సేవలు,సదుపాయాలు కల్పించాలని వైద్యాధికారులను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. మంగళవారం వనస్థలిపురంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించి, అన్ని వార్డులకు స్వయంగా వెళ్లి అందుతున్న వైద్యసేవలు, సౌకర్యాలతో పాటు ఆసుపత్రికి కావాల్సిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆసుపత్రిలో వైద్యసేవలు, సదుపాయాలకు సంబంధించి అవసరమైనన్ని నిధులు మంజూరు చేయిస్తానన్నారు. పని చేయాల్సిన బాధ్యత మీదని.. నిధులు కేటాయించే బాధ్యత నాదని.. సేవలు అందించడంలో రాజీ పడొద్దని వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రిలో ఏవైనా వసతులు కావాలన్నా, మరమ్మతులు ఉన్నా తాత్కాలికంగా వెంటనే ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. వైద్యాధికారులు ఎక్కువ సమయాన్ని ఆసుపత్రికి కేటాయించాలని, ముఖ్యంగా ఆక్సిజన్ సరఫరా, ఆరోగ్యశ్రీ, ఓపీ సేవల్లో అంతరాయం కలుగకుడా ఎప్పటికప్పుడు చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. పారిశుద్ధ్యం, మంచినీటి వసతి వంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రి పై అంతస్తు భవనం పైకప్పు లీకవుతోందని వెంటనే మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. అనంతరం వైద్యాధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. సిటీ స్కాన్ తో పాటు ఔట్సోర్సింగ్ సిబ్బందిని నియమించాలని పలువురు అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీనికి కలెక్టర్ స్పందిస్తూ వీలైనంత త్వరగా సిటీ స్కాన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. నెల తరువాత ఆసుపత్రికి వస్తానని, సూచించిన పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట మహేశ్వరం మెడికల్ కళాశాల సూపరిటెండెంట్ నాగేందర్, అడిషనల్ డీఎంఏ డాక్టర్ వాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ త్రివేణి, వైస్ ప్రిన్సిపాల్ తఖియుద్దీన్, ఆర్ఎంవోలు




శామ్యూల్ హనెమాన్

## చరిత్రలో ఈ రోజు

1862: ఆంగ్ల భౌతిక, రసాయన శాస్త్రవేత్త విలియం హెన్రీ బ్రాగ్ జననం (మ.1942).
1843: హోమియోపతీ వైద్యశాస్త్ర పితామహుడు శామ్యూల్ హనెమాన్ మరణం (జ.1755).
1982: విప్లవకవి చెరబండరాజు మరణం (జ.1944). (చిత్రంలో)
1961: అమెరికా రచయిత, నోబెల్ పురస్కార గ్రహీత, పాత్రికేయుడు ఎర్నెస్ట్ హెమింగ్‌వే మరణం (జ.1899).
1965: తెలుగు హాస్య నటుడు కృష్ణ భగవాన్ జననం.
1995: సార్వత్రిక విశ్వవిద్యాలయ పితామహుడు, దూరవిద్య ప్రముఖుడు, సమాజ శాస్త్ర విజ్ఞానంలో మేటి వ్యక్తి గడ్డం రాంరెడ్డి మరణం (జ.1929).
2002: నాదస్వర విద్వాంసుడు దోమాడ చిట్టబ్బాయి మరణం (జ.1933).

## పిల్లలు జాగ్రత్త

పిల్లలు జాగ్రత్త
సరదాకు సైకిల్ తొక్కవచ్చు
మోటార్ బైక్ నడపవచ్చు
కారెక్కి ఊరేగొచ్చు

అతివేగం అనర్థాలకు
దారితీస్తుంది, ప్రమాదం
సంభవిస్తుంది, ప్రాణానికే
ముప్పు వాటిల్లుతుంది

కన్న తల్లిదండ్రులకు
కడుపుకోత మిగులుతుంది
ఒక్కరే సంతానమైతే
ఆ భాదే వేరేగా ఉంటుంది

చిన్నపుడు సైకిల్ నేరిపిస్తారు
నడుపుతుంటే సంతోషపడతారు
బైక్, కారు నేర్చుకోమంటారు
లైసెన్స్ కూడ ఇప్పిస్తారు

భవిష్యత్ అవసరానికి
దపంతులు కలిసి తిరగటానికి
వృద్దాప్యములో అమ్మ, నాన్నను
తోడుకొని పోవటానికి

లక్షలు ఖర్చుపెట్టి
కాలేజీలో చేరిపించి
లక్షణంగా నచ్చిన బైక్, కారు కొనిచ్చి
బాగుపడమని చెప్పి పంపితే

స్నేహితులతొ పంధ్యాలు
అదుపులేనివేగముతోనడపటాలు
హెల్మెట్ ఉండదు,సీటబెల్ట్ పెట్టరు
ప్రమాదాలకు గుర్రై,ఆసుపత్రి పాలు,
ప్రాణం పోగొట్టుకుంటారు

పిల్లలు, జర పెద్దలు చెప్పినమాట
పెడచెవిన పెట్టకుండా వినాలి
భాగుకోరి చెపుచున్నారనుకోవాలి
వారి ప్రేమను అర్థం చేసుకోవాలి.


రచన:
కడెం. ధనంజయ, చిత్తలూర్

# కమిట్ మెంట్ వున్న నేత రామచంద్రరావు: బండి సంజయ్

**దశ, హైదరాబాద్:** బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావుకు శుభాకాంక్షలు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా ఏబీవీపీ నాయకుడిగా బీజేపీలో కిందిస్థాయి నుండి అనేక బాధ్యతలు నిర్వర్తించిన నాయకుడు రామచంద్రరావని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం నాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఎన్నికలలో కేంద్ర మంత్రి మాట్లాడారు.

కష్టపడి కమిట్ మెంట్ తోపనిచేసేనాయకుడురామచంద్రరావు. సెషల్ మీడియాలో కావాలనే రామచంద్రరావుపై ట్రోల్ చేస్తున్నారు. గతంలో మోదీసహా మా అందరిపైనా ఇట్లనే ట్రోల్ చేశారు. ట్రోల్ చేసిన వాళ్లే కాలగర్భంలో కలిసిపోయారు. రామచంద్రరావు మిస్సైల్. రామచంద్రరావు కాళ్లు, వంకరకు కారణమేందని అడిగితే ఇచ్చిన సమాధానంతో నా కళ్లల్లో నీళ్లు తిరిగాయి. ఏబీవీపీలో ఉండగా రాడికల్స్ రామచంద్రరావుపై దాడులు చేయడంవల్ల ఈ పరిస్థితి వచ్చింది. విద్యార్థి దశలోనే కాషాయ జెండాను రెపరెపలాడించి అధికారం కోసం పోరాడిన నాయకుడు రామచంద్రరావుని అన్నారు. కాషాయ జెండా కోసం త్యాగాలు చేసిన నాయకులు ఎంత మంది ఉన్నారో చెప్పండి. నక్సలైట్లు పోస్టర్లు వేస్తే భయపడి పారిపోతున్న ఆ రోజుల్లో ఎదురొడ్డి పోరాడిన నాయకుడు రామచంద్రరావు. అధ్యక్షుడు కావాలని ఎవరైనా ఆశించొచ్చు.. హైకమాండ్ ఒక నిర్ణయం తీసుకున్నతరువాత తూ చ తప్పకుండా పాటించాల్సిందే. రాబోయే స్థానిక ఎన్నికల్లో జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో కాషాయ జెండాను ఎగరేద్దామని అన్నారు.



## రామచంద్రరావుకు శుభాకాంక్షలు: ఎంపి ఈటల



మనందరి ఆమోదయోగ్యంతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్రరావు కి శుభాకాంక్షలని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. కమిట్మెంట్ ఉన్న కార్యకర్త. అనేక విషయాలపట్ల సంపూర్ణ అవగాహన ఉన్న నాయకుడు. శాసనమండలిలో మేము మంత్రులుగా ఉన్నప్పుడు బీజేపీ నుంచి ఒక్కరే ఎమ్మెల్సీగా ఉన్నా.. ఆయన నిర్వహించిన పాత్ర ఎంత గొప్పగా ఉందో అని అనేకసార్లు ప్రశంసించాము. కార్యకర్తల నమ్మకాన్ని నడిపించడంలో తప్పకుండా ముందు భాగంలో ఉంటారని, మేమందరము సంపూర్ణా సహకారము అందిస్తామని అన్నారు.

## రామచందర్ రావు కు బూర నర్సయ్య గౌడ్ అభినందనలు



తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ ఎన్. రామచందర్ రావు కు భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అభినందనలు తెలిపారు . విద్యార్థి ఉద్యమాల నుంచి, న్యాయవాదిగా - ఎమ్మెల్సీగా పార్టీ సేవలో ఆయన కలిసికట్టుగా పనిచేసిన విధానం, బీజేపీ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత అనతరం తరాలకు స్ఫూర్తి అన్నారు . పార్టీ పట్ల అపారమైన విశ్వాసం, ప్రజల పట్ల గాఢమైన బాధ్యతాభావం, లోతైన రాజకీయం పరిజ్ఞానం ఆయనను నాయకుడిగా మరింత విశిష్టంగా నిలబెట్టాయన్నారు. ఈ కొత్తబాధ్యతలతో తెలంగాణలో బీజేపీ మరింత బలపడాలని ఆకాంక్షిస్తున్నామన్నారు .

# భూతగాదాలకు ఒకరి బలి

- సోదరుడి దాడిలో తమ్ముడు మృత్యువాత
- హయత్‌నగర్ లోని బంజారాకాలనీలో ఘటన

**దశ, ఎల్బీనగర్ :** భూ తగాదాలతో సొంత సోదరుడినే కొట్టి చంపిన ఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్ తెలిపిన వివరాలు.. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలం, డాకుతండాకు చెందిన కరంటోతు లోఖా, కరంటోతు రఘు, కరంటోతు బుగ్గ అనే ముగ్గురు అన్నదమ్ములు. 20 ఏండ్లుగా నగరానికి వలస వచ్చి హయత్ నగర్ డివిజన్‌లోని బంజారా కాలనీ( అంబేద్కర్‌కాలనీ) లో నివాసముంటున్నారు. వారి స్వగ్రామంలో తల్లి పేరుతో ఉన్న ఎకరం భూమి విషయంలో ముగ్గురు అన్నదమ్ములకు కొంత కాలంగా వివాదం నడుస్తోంది. ఇటీవల కరంటోతు లోఖా తన ఇద్దరు సోదరులు రఘు, బుగ్గకు తెలియకుండానే వివాదంలో ఉన్న ఎకరం భూమిలో కొంత రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. మిగతా భూమిని బుగ్గ పేరు మీద రిజిస్టర్ చేయడానికి అంగీకరించాడు. ఈ విషయం మూడో సోదరుడు రఘుకు తెలియడంతో మంగళవారం ఉదయం చర్చించడానికి లోఖా ఇంటికి వెళ్లాడు. కానీ లోఖా లేకపోవడంతో మరో సోదరుడు బుగ్గ ఇంటికి వెళ్లి తనకు తెలియకుండా ఇద్దరే భూమి ఎలా పంచుకుంటారని వాగ్వాదానికి దిగాడు. దీంతో బుగ్గ, అతడి కుమారుడు అనిల్ ఇద్దరు కలిసి రఘును కొట్టడంతో కుప్పకూలిపోయాడు. వెంటనే రఘును షాడో ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు. కుటుంబ సభ్యులకు హయత్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు .. మృతదేహాన్ని ఉస్మానియా హాస్పిటల్ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగరాజు గౌడ్‌తెలిపారు.

## క్రైమ్ కార్నర్

### బాలా నగర్ ఫ్లై ఓవర్ పై రోడ్డు ప్రమాదం

- పంచనామా చేస్తున్న పోలీసులను ఢీకొన్న డీసీఎం; వ్యక్తి మృతి

**దశ, హైదరాబాద్:** కూకట్ పల్లి వైపు నడుచుకుంటూ వెళ్తున్న పాదాచారుని కారు ఢీకొంది. ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో పంచనామా చేస్తున్న పోలీసులను డిసియం వాహనం ఢీకొట్టింది. రాత్రి విధుల్లో ఉన్న ఎస్సై వెంకటేశం కు తీవ్ర గాయాలు అయ్యాయి. రెండు కాళ్ళు విరిగి పోయాయి. అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మంగళవారం తెల్లవారు జాము 4 గంటల ప్రాంతంలో ఘటన జరిగింది. కారు, డిసియం డ్రైవర్లను పోలీసులు అదుపులో తీసుకున్నారు.

### ఆలయాలే టార్గెట్

**దశ, రంగారెడ్డి:** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో వరుస గా ఆలయాలలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. పోల్కంపల్లి గ్రామంలో దొంగలు హల్ చల్ పట్టపగలే రెండు ఆలయాలలో దొంగతనం చేసారుఏ. పెద్దమ్మ, గంగాదేవి మరియు రామాయలయం లో చోరీ జరిగింది. రెండు ఆలయాలలో పంచంలోహ విగ్రహాలు నగలు అపహారణకు గురయ్యాయి. రెండు ఆలయాలలోని విగ్రహాల విలువ సుమారు 5 లక్షలు వుంటుంది. గత 10రోజుల క్రితమే ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మగంగాదేవి పండగ నిర్వహించారు. గతంలో కూడా గ్రామంలోని కాటామయ్య, ఎల్లమ్మ,ఆలయంలో దొంగతనానికి దుండగులు పాల్పడ్డారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీ పూటేజ్ పరిశీలించగా కట్టరు సహాయంతో తాళాలు పగలకొట్టిన విగ్రహాల అపహారణ చేసినట్లు నమోదయింది.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**దశ, ఎల్బీనగర్:** ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ సమీపంలో సోమవారం అర్ధరాత్రి 12:30 గంటల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. బండంగ్ పేటలోని సాయినగర్ లో నివాసం ఉంటున్న గౌర సంపత్(40) పని నిమిత్తం సోమవారం రాత్రి ఎల్బీనగర్ కు వెళ్లి తిరిగి బడంగ్ పేటలోని ఇంటికి తిరిగి వస్తున్నాడు. ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో సంపత్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమార్తె (13), కుమారుడు (15) ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్బీనగర్ పోలీసులు తెలిపారు.

## ఏసీబీ వలలో జీహెచ్ఎంసి అధికారిణి, ఓ ఎమ్మార్వో



**దశ, హైదరాబాద్:** జీ హెచ్ ఎం సి మూసాపేట్ సర్కిల్ కార్యాలయం లో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు జరిపారు. ట్యాక్స్ విభాగంలో ఓ అధికారిపై దాడులు జరిపారు. లంచం తీసుకుంటూ సీనియర్ అసిస్టెంట్ సునీత రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడింది. అదేవిధంగా తలకొండపల్లి ఎమ్మార్వో కూడా లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు.

# జూనియర్ కాలేజీని సందర్శించిన కలెక్టర్

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** చుంచుపల్లి మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాలకు సంబంధించిన వసతుల వివరాలను అక్కడున్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో ముఖ్యమైన మరమ్మతుల కొరకు 58 లక్షల రూపాయలు మంజూరైనట్లు కలెక్టర్ తెలిపారు.

మంజూరైన నిధులతో కళాశాలలో అత్యవసరంగా చేయవలసిన పనులకు ఖర్చు చేయాలన్నారు. సైన్స్ ప్రాక్టికల్ ల్యాబ్స్ రెనవేషన్ కంప్యూటర్ ల్యాబ్ సామాగ్రి ఎలక్ట్రికల్ ల్యాబ్ సామాగ్రి బాల బాలికల టాయ్ లెట్స్ మైనర్ రిపేర్ వర్క్స్ తరగతి గదులను తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపల్ రమేష్, ఇనాచార్సి ఇంటర్మీడియట్ విద్యాదికారిణి బి.సులోచనారాణి, చుంచుపల్లి హైస్కూల్స్



హైస్కూల్ హెచ్ఎం సబితా సంధ్యారాణి, పంచాయితీరాజ్ అధికారులు అధికారి శ్రీనివాస్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శివకాశిలోని బాణసంచా కర్మాగారంలో పేలుడు

- నలుగురి సజీవ దహనం
- మరికొందరికి తీవ్ర గాయాలు, ఆసుపత్రికి తరలింపు
- సహాయక చర్యలు చేపట్టిన అధికారులు
- ప్రమాద కారణాలపై దర్యాప్తు ప్రారంభం

**దశ, చెన్నై :** తమిళనాడులోని శివకాశిలో మరో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఉదయం ఓ బాణసంచా తయారీ కర్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో నలుగురు కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

దేశవ్యాప్తంగా టపాసుల తయారీకి కేంద్రంగా ఉన్న శివకాశిలోని ఓ ప్రైవేట్ ఫ్యాక్టరీలో కార్మికులు విధుల్లో నిమగ్నమై ఉండగా ఈ ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో ఫ్యాక్టరీ ప్రాంగణంలో దట్టమైన పొగ, మంటలు అలుముకున్నాయి. ఏం జరిగిందో తెలుసుకునే లోపే నలుగురు కార్మికులు మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యారు. మరికొందరు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు.

గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. దీంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

ప్రస్తుతానికి ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు తెలియరాలేదు. షార్ట్ సర్క్యూట్ లేదా రసాయనాల మిశ్రమంలో జరిగిన పొరపాటు వల్ల పేలుడు జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. అధికారులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. శివకాశిలో తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతుండటం స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

# యమపాశం

మొదటి పేజీ తరువాయి..

కొనసాగిస్తున్నారు. ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు ఇప్పటివరకు 36 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇంకా కొంతమంది ఆచూకి దొరకలేదు. కంపెనీలో 143 మంది పనిచేస్తుండగా, వారిలో 58 మంది అధికారులకు టచ్ లోకి వచ్చారు. బీహార్, ఒరిసా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలకు చెందిన వారూ ఉన్నట్టు గుర్తించారు.




## హక్కుల సాధన కోసం ముందుకు వెళతాం: సీఎం రేవంత్

గోదావరి, కృష్ణా జలాలపై తెలంగాణకు నీటి కేటాయింపులు, హక్కుల సాధన కోసం స్పష్టమైన విధానంతో ముందుకు వెళతామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణలో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు పక్కాగా నీటి కేటాయింపులు జరిపిన తర్వాతే మిగులు, వరద జలాలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. మిగులు, వరద జలాల్లోనూ రెండు రాష్ట్రాల మధ్య నిష్పత్తి ప్రకారం కేటాయింపులు జరగాలని స్పష్టం చేశారు. గోదావరి - కృష్ణా బేసిన్‌లో తెలంగాణ నీటి వాటా అన్న అంశంపై పూలె ప్రజాభవన్ లో ప్రజా ప్రతినిధులకు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సీఎం తో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , ఇతర మంత్రివర్గ సహచరులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

## రోల్‌మోడల్‌గా తెలంగాణ అంగన్‌వాడీలు: సీఎం రేవంత్

తెలంగాణ అంగన్‌వాడీలు దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచేలా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీలకు వచ్చే పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు అయిదేళ్ల వరకు వారికి పూర్వ ప్రాథమిక విద్యను అందించి నేరుగా ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లేలా చూడాలని సూచించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారిత శాఖలపై మంత్రులు ధనసరి అనసూయ సీతక్క, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో సీఎం పలు సూచనలు చేశారు.

# 9, 10 తేదీల్లో ఆధార్ మెగా క్యాంపులు

- జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా మేగా ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9,10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం, నవభారత్, పాల్వంచలో ఈ క్యాంపులు జరగనున్నట్లు తెలిపారు. ఆధార్ కార్డులో తప్పులున్న వారు కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. వాటిలో పేరు మార్పు లేదా సవరణ పుట్టిన తేదీ సవరణ లింగం మార్పు చిరునామా సవరణ మొబైల్ నంబర్ అప్డేట్ ఫోటో అప్డేట్ బయోమెట్రిక్ అప్డేట్ తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు. ప్రత్యేకంగా 5 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే 05 ఏళ్ల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఆన్‌లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు అని మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని ఉదాహరణకు చిరునామా మార్పు ఆన్‌లైన్‌లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలని కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని అయన స్పష్టం చేశారు. ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ జితేష్ పాటిల్ కోరారు.





## డాక్టర్లు కనిపించే దైవాలు

దశ, ఎల్బీనగర్ : సేవా దృక్పథంతో సమాజ నిర్మాణంలో భాగమైన డాక్టర్లు, చార్టెడ్ అకౌంటెంట్లను లయన్స్ క్లబ్ ఆఫ్ వనస్థలిపురం సభ్యులు సన్మానించారు. అంతర్జాతీయ డాక్టర్స్ దినోత్సవం, జాతీయ చార్టెడ్ అకౌంటెంట్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ వనస్థలిపురం, జేసీఐ హైదరాబాద్ ఫినిక్స్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ లచ్చిరెడ్డి, వనస్థలిపురం సీఐ మహేశ్ గౌడ్ హాజరయ్యారు. సేవా దృక్పథంతో సమాజానికి నిస్వార్థంగా సేవలందిస్తున్న డాక్టర్లు, సీఏలను సన్మానించారు. ''డాక్టర్లు కనిపించే దేవుళ్లతో సమానమని పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వనస్థలిపురం ప్రెసిడెంట్ నందకిశోర్, కార్యదర్శి రవీందర్ రెడ్డి, ట్రెజరర్ నర్సింహులు, వైస్ ప్రెసిడెంట్ భావనా శ్రీనివాస్, జోన్ చైర్మన్ దూరయ్య, డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జి మల్లికార్జున్, జేసీఐ హైదరాబాద్ ఫినిక్స్ ప్రెసిడెంట్ సువిధ, నీరజ్, డాక్టర్లు శూలపాణి, బొగ్గు సురేష్, రాము, నవీన్, పవన్, సీఏలు తిరుపతమ్మ, శ్రీమతి వర్ష, భార్గవి తదితరులు ఉన్నారు.

# "తెలంగాణ రైజింగ్ - 2047"

# లక్ష్యం దిశగా కార్యాచరణ: సీఎస్

దశ, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "తెలంగాణ రైజింగ్ 2047" లక్ష్యం దిశగా ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేసేందుకు విభాగాల వారీగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.మంగళవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ "మిషన్ కర్మయోగి" అధికారుల బృందం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ ఐఏఎస్, ఐపిఎస్, ఐఎఫ్ ఎస్ అధికారులతో సమావేశం అయ్యింది. సమావేశంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, సిబ్బందికి వారిలో నైపుణ్యాభివృద్ధి పెంచేందుకు మిషన్ కర్మయోగి చేపట్టిన శిక్షణా కార్యక్రమాలను,



కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ అడ్మినిస్ట్రేషన్ సభ్యురాలు డాక్టర్ అల్కా మిట్టల్ వివరించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ మిషన్ కర్మయోగి సహకారంతో మన రాష్ట్రంలో కూడా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, సిబ్బందికి పలు శిక్షణ కార్యక్రమాలు చేపట్టేందుకు ఆయా శాఖల వారీగా తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కమిషనర్ సిహెచ్ ప్రియాంక, పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, రెవెన్యూ (సిటి & ఎక్సైజ్) ముఖ్య కార్యదర్శి రిజ్వీ, జిఎడి (సర్వీసెస్) కార్యదర్శి మహేష్ దత్ ఎక్కా, జిఎడి కార్యదర్శి రఘునందన్ రావు, రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ సువర్ణ, మహిళా సంక్షేమ కార్యదర్శి అనితా రామచంద్రన్, హెచ్ఎండిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సెర్ప్ సిఇఒ దివ్య, హౌసింగ్ ప్రత్యేక కార్యదర్శి వి.పి. గౌతమ్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.


## జూలై 9న హుజురాబాద్‌లో కార్మిక సమ్మె: సీఐటీయూ



**దశ, హుజురాబాద్ :** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా జూలై 9న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా హుజురాబాద్‌లో భారీ కార్మిక ర్యాలీ నిర్వహిస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ ప్రకటించారు. ఈ కోడ్‌లు కార్మికుల హక్కులను హరిస్తాయని, సంఘాల ఏర్పాటును కష్టతరం చేస్తాయని ఆయన అన్నారు. కనీస వేతనం రూ. 26,000, సమాన పనికి సమాన వేతనం, కనీస పెన్షన్ రూ. 9,000 వంటి డిమాండ్లను ఈ సమ్మె ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని కూడా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


## బేడ బుడగ జంగాల సమస్యలపై మంత్రికి వినతి.

**దశ, హుజురాబాద్ :** రాష్ట్ర బేడ బుడగ జంగం జన



సంఘం అధ్యక్షుడు సిరిపాటి వేణు ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్‌ను కలిశారు. ఈ సందర్భంగా బేడ బుడగ జంగాలకు ఇందిరమ్మ ఇళ్లలో ప్రాధాన్యత, ప్రత్యేక కార్పొరేషన్, హైదరాబాద్‌లో సంఘం భవన నిర్మాణం వంటి సమస్యలను విన్నవించారు. అలాగే, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ల జారీలో జాప్యాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పత్తి బసవ శివ, ఉపాధ్యక్షులు పస్తం పరుశురాం పాల్గొన్నారు.

## డాక్టర్ నాగరాజు సేవలు అభినందనీయం: మద్దెల శివకుమార్



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** సీనియర్ డాక్టర్ నాగరాజు సేవలు అభినందనీయమని పెదవర్గాల వారికి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించడం భేష్ అని అభ్యుదయ కళాసేవ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ కొనియాడారు. నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తన బృందంతో తనకు అత్యంత సన్నిహితులైన గాయత్రి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ అల్లూరి నాగరాజుని హాస్పిటల్లో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మద్దెల శివకుమార్ మాట్లాడుతూ డా. నాగరాజుకు పేదవారికి చేయూతనందించి వైద్య సేవలు అందించే శక్తిసామర్థ్యాలను ప్రసాదించాలని పేర్కొన్నారు.

# అసంపూర్తిగా వైకుంఠధామాలు






**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** చుంచుపల్లి మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీ పరిధిలో గత పాలక ప్రభుత్వంలో ఏర్పాటైన వైకుంఠధామాలు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా రామాంజనేయ కాలనీ వెంకటేశ్వర కాలనీ గ్రామపంచాయతీలో పూర్తిగా వినియోగంలో లేక అలంకారప్రాయంగా మిగిలిపోయాయి. లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటుచేసిన వైకుంఠధామాలు కొన్ని శిథిలావస్థలో ఉన్నాయి. స్నానాల గదులను సుందరంగా నిర్మించినప్పటికీ వాటికి నీటి వసతి లేక వైకుంఠధామాలు ఉండి ఉపయోగం లేకుండా ఉన్నాయని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నీటి వసతి కోసం బోర్ వేసినప్పటికీ ఆ బోరుపై మోటారు బిగించని కారణంగా ఆ బోరు చుట్టు పిచ్చి చెట్లు వెలిసి దర్శనమిస్తున్నాయి. అంతేకాకుండా వెంకటేశ్వర కాలనీలో వైకుంఠధామానికి కేటాయించిన స్థలం దశలవారీగా కబ్జాకి గురవుతున్నట్లు ఆరోపణలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. వైకుంఠధామాలలో పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలని గతంలో కొంతమంది మాజీ ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. వాటర్ సదుపాయం కరెంటు సదుపాయం కల్పిస్తే వైకుంఠధామాలు ఉపయోగంలోకి వస్తాయని పలువురు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా కార్పొరేషన్ పరిధిలోని రామవరం ప్రాంతం పక్కన ఏర్పాటుచేసిన వైకుంఠధామం సైతం ఉపయోగంలో లేదు. ఇక్కడ అన్ని వసతులు ఉన్నప్పటికీ ప్రజలు ఉపయోగించకపోవడం విచారకరం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిరుపయోగంలో ఉన్న వైకుంఠధామాలను వినియోగంలోకి తెచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా పంచాయతీల కొందరు మాజీ ప్రజాప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆలయాలకు హుజురాబాద్ నుండి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు



**దశ, హుజురాబాద్ :** భక్తుల సౌకర్యార్థం మేడారం, రామప్ప, లక్నవరం, మరియు మల్లూరు నరసింహ స్వామి ఆలయాలకు హుజురాబాద్ ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం కల్పించినట్లు హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు. ఈ నెల 6న ఈ ప్రత్యేక బస్సు నడుస్తుందని ఆయన ప్రకటించారు. హుజురాబాద్ డిపో నుండి ఉదయం 5:00 గంటలకు బయలుదేరి, అదే రోజు సాయంత్రం 6:00 గంటలకు తిరిగి హుజురాబాద్ చేరుకుంటుందని డిపో మేనేజర్ వివరించారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సూపర్ లగ్జరీ బస్సులో పెద్దలకు ఛార్జి రూ. 800/గా, పిల్లలకు రూ. 500/గా నిర్ణయించబడింది. అడ్వాన్స్ బుకింగ్ కోసం 9959225924, 9704833971, 9247159535, 9177324963 నంబర్లలో సంప్రదించవచ్చు. ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం కూడా అందుబాటులో ఉందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ రవీంద్రనాథ్ సూచించారు.

## 'ఏఐఎస్ఎఫ్ మహాసభను జయప్రదం చేయండి'



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** అఖిల భారత విద్యార్థి సమైక్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని మంగళవారం విద్యార్థులతో కలిసి కరపత్రాలను ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడు దేశ స్వతంత్రం కోసం విద్యారంగ సమస్యల నూతన శాస్త్రీయ విద్య విధానం కోసం చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో అలుపెరుగని పోరాటాలు చేస్తూ వచ్చిన సంఘం ఏఐఎస్ఎఫ్ అని పేర్కొన్నారు. ఈనెల 3 వ తేదీన పాల్వంచలోని చంద్ర రాజేశ్వరరావు భవన్ నందు నిర్వహించుకుంటున్న అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయాలని అన్ని మండలాల నుండి విద్యార్థులు స్వచ్ఛందంగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అజిత్, కొత్తగూడం పట్టణ కార్యదర్శి రణధీర్, కమల్, శివ, విజయ్ కాంత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చికెన్, మటన్‌లను మించిన బోడా కాకర..



ఆదిలాబాద్ జిల్లా మార్కెట్ లోకి బోడా కాకర కాయలు తొందరగానే వచ్చేసాయి. ఈ సీజన్ లో బోడ కాకరకాయలకు అధిక డిమాండ్ ఉంది. బోడ కాకరను ఆగాకర.. అడవి కాకర, స్పైని గార్డ్ లేదా జంగ్లీ కరేలా అని కూడా పిలుస్తారు. ముఖ్యంగా మహారాష్ట్ర ఆదిలాబాద్ సరిహద్దు ప్రాంతాల ప్రజలు ఎక్కువగా మరాఠీ భాషను మాట్లాడుతుంటారు కాబట్టి వారి భాషలో బోడ కాకరను "కర్టూలే" అని పిలుస్తారు.ఆదిలాబాద్ జిల్లాలోని మార్కెట్లో బోడ కాకర ప్రస్తుతం కిలో ధర రూ.300కు విక్రయిస్తున్నారు. ఇది చికెన్ ధర కంటే ఎక్కువగా ఉంది. చికెన్ ధర కిలోకు 210 వరకు ఉంది. చాలా మంది ప్రజలు బోడ కాకర అత్యధిక పోషక విలువలు కలిగి ఉంటుందని, ఆరోగ్య ప్రయోజనాల కోసం ఈ సీజన్ లో వచ్చే బోడ కాకరకాయల కూర తినడానికి ఇష్టపడతారు.

విశ్లేషణ

## నైతిక విలువలను చెరిపేస్తున్న

# కో లివింగ్.. ?

తెలుగు రాష్ట్రాల్లో కో లివింగ్ కల్చర్‌పై ఆందోళన వ్యక్తమౌతోంది,అమెరికా, కెనడా లాంటి దేశాల్లో కో లివింగ్‌కు, హైదరాబాద్, బెంగళూరు, భారత్‌లోని ఇతర నగరాల్లో కో లివింగ్‌కు తేడా ఏంటి?భారత్‌లాంటి దేశాల్లో ఒకప్పుడు పరిచయంలేని అమ్మాయిలు, అబ్బాయిలు రోడ్డు మీదో, ఇంకెక్కడైనా బహిరంగ ప్రాంతాల్లోనో కలిసి కనిపించడాన్నే తప్పుగా భావించేవారు.కో ఎడ్యుకేషన్ కాలేజీలు, యూనివర్సిటీల్లో చదువుకున్నా...అమ్మాయిలు, అబ్బాయిల మధ్య స్నేహానికి, కలిసి తిరగడానికి సమాజం ఓ విభజన రేఖను ఏర్పరిచింది. ఆ పరిధిలోనే మనుషుల ఆలోచనా విధానం ఉండేది.కానీ కాలక్రమేణా పరిస్థితులు మారాయి. దిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ లాంటి మెట్రోపాలిటన్ సిటీల్లో జీవన విధానంలో మార్పులొచ్చాయి. ఐటీ రంగం విస్తృతితో గతంలోలా ఆడ, మగ మధ్య పెద్దగా భేదాలుండటం లేదు. ఒకేచోట కలిసి పని చేయాల్సి రావడం, యువతీ యువకుల ఉద్యోగ విధులు ఒకే తరహాలో ఉండడంతో వారి ఆలోచనా విధానంలోనూ మార్పులొచ్చాయి. ఆఫీసు అవసరాల రీత్యా కలివిడిగా ఉండడం తప్పనిసరైంది. అదే సంస్కృతి జీవన విధానంలోనూ ప్రతిబింబిస్తోంది రెండు దశాబ్దాలుగా సామాజికపరంగా వచ్చిన మార్పు ఇదైతే, అదే సమయంలో ఓ మోస్తరు పట్టణాల నుంచి భారీ నగరాల దాకా అన్నిచోట్లా భారీ స్థాయిలో పెరిగిన జీవన వ్యయం.. జీవన విధానాలపై పెను ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యం నుంచి ఆవిర్భవించిందే కో లివింగ్ కల్చర్.రక్తసంబంధం, బంధుత్వం, వివాహ బంధం వంటివేమీ లేని ఓ అమ్మాయి లేదా అబ్బాయి, కొందరమ్మాయిలు లేదా అబ్బాయిలు ఒకే ఇంట్లో కలిసి ఉండడమే కో లివింగ్.ఇద్దరు ముగ్గురు అమ్మాయిలు కలిసి ఉన్నట్లుగా, ఇద్దరు ముగ్గురు అబ్బాయిలు కలిసి ఉన్నట్లుగానే, ముగ్గురు నలుగురు అబ్బాయిలు, అమ్మాయిలు కలిసి ఒకే ఇంట్లో ఉండటం అత్యంత సహజమని, దాన్ని శారీరక సంబంధాల కోణంలో చూడాల్సిన అవసరం లేదని కో లివింగ్ సంస్కృతి గురించి తెలిసిన వాళ్లు అంటున్నారు.కలిసి ఉన్నంత మాత్రాన వారు శారీరక సంబంధాలు ఏర్పరుచుకుంటారన్న భావన సరికాదని, ఒకవేళ అలా ఏర్పరుచుకున్నా అది వ్యక్తిగత విషయంగా చూడాలని వారు అంటున్నారు.అయితే, పెళ్లి కాని అమ్మాయి, అబ్బాయి ఒక ఇంట్లో కలిసి ఉండడం తప్పన్న అభిప్రాయం మన సమాజంలో ఉంటుంది. ఈ కోణంలో చూసి, ఈ సంస్కృతికి అడ్డుకట్ట వేయాలని వీహెచ్ కోరారు. పెళ్లిచేసుకుని విడిపోవడం కన్నా, ఒక చోట కొంతకాలం కలిసి జీవించడం ద్వారా వివాహ బంధంలోకి అడుగుపెట్టాలా లేదా అన్నదానిపై నిర్ణయం తీసుకోవచ్చని భావించేవారు, హాస్టళ్లు, పేయింగ్ గెస్ట్‌ల వంటి ఖర్చులు భరించలేనివారు కో లివింగ్ స్పేసెస్‌కు ప్రాధాన్యమిస్తున్నారు.తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్, విజయవాడ సహా అనేక ప్రాంతాల్లో వర్కింగ్ విమెన్స్ హాస్టళ్లు, బాయ్స్ పీజీలకు చాలా డిమాండ్ ఉంటుంది. ఇలాంటి నివాస సదుపాయాలు అమ్మాయిలకు, అబ్బాయిలకు వేర్వేరుగా ఉంటాయి. వాళ్లు వెచ్చించగలిగే మొత్తాన్ని బట్టి సౌకర్యాలు అందిస్తుంటారు.యువతీ యువకులు, స్టూడెంట్లు, ఉద్యోగాలు చేసేవారు పీజీల్లో ఉండేందుకు ఎక్కువగా మొగ్గు చూపిస్తారు. భోజన సదుపాయంతో పాటు పీజీల్లో భద్రత ఉంటుందని భావించడం దీనికి మరో



కారణం. అయితే పీజీల్లో ఉండడం ఇష్టం లేనివారు, మరింత సౌకర్యవంతంగా ఉండాలని భావించే కొందరు... ముగ్గురు, నలుగురు కలిసి సొంతంగా గదులు అద్దెకు తీసుకుని ఉంటుంటారు.ఇవి కాకుండా ఇప్పుడు కొత్తగా వ్యాప్తి చెందుతున్న సంస్కృతి కో లివింగ్.వారు ఒకే ఇంట్లో నివసించడానికి వీలుగా అవసరమైన సదుపాయాలను నిర్వాహకులు కల్పిస్తారు. ఇది సరైన విధానం కాదని, నేరాలు పెరిగే ప్రమాదముందని ఆయన హెచ్చరించారు.సైబరాబాద్ కేంద్రంగా ఈ సంస్కృతి విస్తరించిందని వీహెచ్ చెబుతున్నారు. ఐటీ రంగం ప్రభావం హైటెక్‌సిటీతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో గడచిన 20ఏళ్లుగా బాగా పెరిగింది. రియల్ ఎస్టేట్ ప్రభావంతో ఇళ్ల స్థలాల ధరలు, ఇళ్ల ధరలు ఊహించని స్థాయిలో పెరిగాయి హైటెక్ సిటీ చుట్టుపక్కల పీజీల సంఖ్యా బాగా పెరిగింది. అయితే పీజీలు సౌకర్యవంతం కాదని భావించేవారికి, స్థోమత ఉన్నవారికి, ఇంట్లోనే ఉంటున్నామన్న భావన కల్పించడానికి, మరింత మెరుగైన సౌకర్యాలతో కో లివింగ్ హాస్టళ్లు అందుబాటులోకొచ్చాయి. లగ్జరీ హోటళ్లలో దొరికే సౌకర్యాలు, సేవలను ఈ పీజీల్లో కల్పిస్తున్నారు. భారత్‌లోని వివిధ రాష్ట్రాల నుంచి చదువు, ఉద్యోగాల కోసం అమెరికా, కెనడా వంటి దేశాలకు వెళ్లేవారు ఇలా కో లివింగ్‌కే ప్రాధాన్యం ఇస్తారు. స్వదేశంలో ఉన్న పరిచయంతో పాటు, ఒకే దేశం, ఒకే ప్రాంతానికి చెందిన వాళ్లమన్న భావన కోసం, ఆర్థిక భారం తగ్గించుకోవడం కోసం నలుగురు లేదా ఐదుగురు అమ్మాయిలు, అబ్బాయిలు కలిసి ఒకే ఇంట్లో ఉంటుంటారు. వంటపని, ఇంటిపని షేర్ చేసుకుంటూ కలిసి జీవిస్తుంటారు.ఇది రహస్య వ్యవహారమేమీ కాదు. స్వదేశంలోని వారి తల్లిదండ్రులకు, బంధుమిత్రులందరికీ ఈ విషయం తెలిసేలానే ఉంటారు. అందరూ ఇది సాధారణ విషయంగానే భావిస్తారు.ఇక సింగపూర్, మలేషియా లాంటి దేశాల్లో మరో రకం కో లివింగ్ కల్చర్ ఉంది. ఇక్కడ కుటుంబాలే ఒక ఇంటిని షేర్ చేసుకుంటుంటాయి. ఒక డబుల్ బెడ్ రూం ఇంట్లో ఒక బెడ్ రూంలో ఓ కుటుంబం, మరో బెడ్ రూంలో మరో కుటుంబం ఉంటాయి. కిచెన్, లివింగ్ ఏరియాను షేర్ చేసుకుంటాయి.కాస్ట్ ఆఫ్ లివింగ్ ఎక్కువగా ఉండే అలాంటి దేశాల్లో భారత్ నుంచి వలసవెళ్లిన వాళ్లు ఎక్కువగా ఈ జీవన విధానాన్ని ఆశ్రయిస్తుంటారు.ఇక బెంగళూరు, దిల్లీ,ముంబై,చెన్నైవంటి నగరాల్లోనూ ఈ కల్చర్ చాలా ఎక్కువగానే ఉంది.ఇది నైతికమా కాదా అన్న సంగతి పక్కన పెడితే కాస్త మెరుగైన సౌకర్యాలతో జీవించాలనుకునేవారు ఈ లైఫ్ స్టైల్‌కు ఆకర్షితులవుతున్నారు.లివింగ్ స్పేస్‌లో ఉండడానికి వచ్చిన యువతీ యువకుల దగ్గరి నుంచి ఆధార్, పాన్ కార్డులు, ఆఫీసు అడ్రస్, తల్లిదండ్రుల కాంటాక్ట్ తీసుకుంటాం. మా దగ్గర నివసించడానికి వచ్చే అమ్మాయిలు, అబ్బాయిల తల్లిదండ్రులకు కో లివింగ్ గురించి తెలుసో లేదో మాకు తెలియదు" అని ఆయనన్నారు పెళ్లితో సంబంధం లేకుండా అమ్మాయిలు, అబ్బాయిలు ఒక చోట ఉండడంలో ఎలాంటి తప్పులేదని సంధ్య (పేరు మార్చాం) అనే యువతి చెప్పారు."శారీరక సంబంధం సంగతి పక్కనపెడితే... చిన్నప్పటి నుంచి అమ్మాయిలను, అబ్బాయిలను వేరుగా ఉంచే సంస్కృతి వల్ల వారిద్దరికీ ఒకరినొకరు గౌరవించుకోవడం కూడా తెలియని పరిస్థితి ఉంటోంది. ఇది సమాజానికి మంచిది కాదు. ఒక చోట కలిసి ఉండడం, శారీరక సంబంధంలోకి వెళ్లాలనుకోవడం, దాన్నుంచి బయటకు రావాలనుకోవడం పూర్తిగా వారి వ్యక్తిగత విషయం" అని ఆమె అన్నారు. నైతిక విలువలు, సామాజిక కట్టుబాట్లు అన్ని కాలాల్లోనూ ఒకేలా ఉండవని, ఒకప్పుడు మహిళకు పరదా తప్పనిసరని, ఇప్పుడు పెళ్లికాకముందే ఒకరి గురించి ఒకరు పూర్తిగా తెలుసుకోవడమనే సంస్కృతి ఉందని, ఇది కాలానుగుణంగా వచ్చిన మార్పు అని ఆయన విశ్లేషించారు.